# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి

భైంసా, నవంబర్ 1 : పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మళ్లీ ఆశీర్వదించాలని ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి ప్రజలను కోరారు. పట్టణంలోని సంజీవ్ రెడ్డి ఫ్యాక్టరీలో బుధవారం పుస్పూర్ తండా గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. సేవ చేసేందుకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఆకలి, కేకల తెలంగాణను అన్నపూర్ణగా మార్చి దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ కేతనం ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

పాస్‌పోర్ట్ పోయినది

నేను శేక్‌జహిరిద్దిన్ తండ్రి: శేక్ హహెబ్బిన్ ని॥ఇ.నెం.2-2-242, అంబెద్కర్‌పేట్ ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణ నాయొక్క పాస్‌పోర్ట్ నెం. P0182521 తేది: 22.08.2023 రోజున ఆదిలాబాద్ నుండి నిర్మల్‌బస్టాండ్ నుండి రాంనగర్, ఆస్తా కాలనికి బైక్‌పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయింది దొరికినవారు ఈ క్రింది సెల్: 63015 65183 కు తెలియజేయగలరు.

BUSINESS OFFER

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

## అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలి

- బోథ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంపీ గొడం నగేశ్, పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ నగేశ్, బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్

ఇచ్చోడ, నవంబర్ 1 : కారు గుర్తుకు ఓటువేసి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎంపీ గొడం నగేశ్, పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం వారు పర్యటించారు. మండలకేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. జామిడి, గేర్జం, మాన్కాపూర్, నర్సాపూర్, సిరిచెల్మ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తున్నదని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఇచ్చోడ ఉప సర్పంచ్ శిరీష్, మాజీ కన్వీనర్ మేరాజ్ అహమ్మద్, అజీం, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిరిచెల్మ మల్లన్న చెరువు వద్ద నాయకులతో సెల్ఫీ దిగుతున్న బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్

# చెరువుల జలకళకు ఇదే సాక్ష్యం..

- సాగు నీటి ప్రాధాన్యతకు నిలువుటద్దం
- సిరిచెల్మ మల్లన్న చెరువు వద్ద నాయకులతో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ సెల్ఫీ

బోథ్, నవంబర్ 1 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'మిషన్ కాకతీయ'తో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. నిండుకుండలా మారి అన్నదాతలకు సాగునీటి భరోసా కల్పిస్తున్నాయి. అందుకు బోథ్ మండలంలో సిరిచెల్ల గ్రామంలోని మల్లన్న చెరువు నిలువుటద్దంలా నిలిచింది. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ సిరిచెల్మ గ్రామంలో ప్రచారానికి వెళుతూ మార్గమధ్యంలో ఉన్న మల్లన్న చెరువు వద్ద నాయకులతో కలిసి చెరువు అందాలు వచ్చేలా ఇలా సెల్ఫీ తీసుకున్నారు. చెరువుల జలకళకు ఇదే సాక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే ఏమైతదని అన్నవారు ఈ చెరువును చూసైనా మారాలని కోరారు.

# పదేళ్ల అభివృద్ధికి పట్టం కట్టాలి..

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన కూచన్‌పెల్లి గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

సోన్, నవంబర్ 1 : పదేళ్ల కాలంలోజరిగిన అభివృద్ధికి పట్టం కట్టాలని, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోన్ మండలంలోని కూచన్‌పెల్లి, బొప్పారం, కడ్తాల్ గ్రామాల నుంచి వందలాది మంది యువకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి అల్లోల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధికి ఆకర్శితులై, రోజురోజుకు చేరికలు పెరుగుతున్నాయన్నారు. సీం కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటా ఒక సంక్షేమ పథకం చేరుకోవడమే నిదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోన్ మండల కన్వీనర్ మోహినొద్దిన్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్ రెడ్డి, ఇన్‌చార్జి మహేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండి లింగన్న, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అర్జున్ లింగన్న, మాజీ ఉప సర్పంచ్ చాకలి సాయన్న, డాక్టర్ మనోహర్, గంగన్న, సుంకరి రాజేశ్వర్, సుంకరి ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.



లింబా (బీ) తండాలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

# మా ఓటు కారుకే

- రాజాపూర్ తండా, లింబా (బీ) తండావాసుల ప్రతిజ్ఞ

కుంటాల, నవంబర్ 1 : కుంటాల మండలం ఓలా పంచాయతీ పరిధిలోని రాజాపూర్ తండా, లింబా(బీ) తండాల వాసులు కారు గుర్తుకే ఓటు వేస్తామని, ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించుకుంటామని మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. రాజాపూర్ తండాలో మంగళవారం రాత్రి, లింబా (బీ) తండాలో బుధవారం బీఆర్ఎస్ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కాగా, దశాబ్ద కాలం నాటి కల అయిన బీటీ రోడ్డును తమ గ్రామానికి నిర్మించారని రాజాపూర్ తండావాసులు.., అలాగే రైతుబంధు, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, పోడు భూముల పట్టాలు లాంటి పథకాల వల్ల లబ్ధిపొందామని లింబా (బీ) తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ అనుకూల నినాదాలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, సర్పంచ్‌లు మల్లేశ్, ఖనీష్ ఫాతిమా, ఆనంద్ రావు, జడ్పీటీసీ గంగామణి బుచ్చన్న, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, పార్టీ సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ ధశరథ్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, రమణా గౌడ్, శంకర్ గౌడ్, హైమద్ పాషా, జుట్టు మహేందర్, వెంకటేశ్, తాటి మహేశ్వర్, పెద్దింటి పోశెట్టి, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భైంసాటౌన్, నవంబర్ 1 : మండలంలోని కామోల్ గ్రామంలో బుధవారం పింఛన్ లబ్ధిదారులు సీఎం కేసీఆర్, ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో రూ.150 ఉన్న పింఛన్‌ను సీఎం కేసీఆర్ రూ.4,016 వరకు పెంచారని కొనియాడారు. పలువురు దివ్యాంగులు మాట్లాడుతూ.. కుటుంబ సభ్యుడిగా బాధలను తెలుసుకున్న సీఎం కేసీఆర్.. ఏ రందీ లేకుండా పింఛన్ అందించడం ఎప్పటికీ మరువమని పేర్కొన్నారు. వృద్ధులు మాట్లాడుతూ.. తాము ఎవరిపైనా ఆధారపడకుండా పెద్ద కొడుకులెక్క సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నాడన్నారు. బతికున్నన్ని రోజులు కారు గుర్తుకు ఓటేసి, మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేస్తామని చెప్పారు. విఠల్ రెడ్డిని భారీ మేజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. రైతులు మాట్లాడుతూ.. 24 గంటల ఉచిత విద్యుత్, పంట పెట్టుబడి సాయం అందిస్తున్న కేసీఆరే సీఎంగా ఉండాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులు, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ నర్సారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు అమేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.